**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.07.2018.**

# ఏ.సి మిషన్ దొంగిలించిన కేసులో నిందితుడికి మూడు నెలలు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.667/2017 సెక్షన్ 379, 411 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, యనమలకుదురుకు చెందిన అబ్దుల్ హబీబ్(20)కు ఈ రోజు అనగా ది.05.07.2018న 2వ అడిషినల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష మరియు రూ.100/- జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పటమట, గురునానక్ కాలనీకి చెందిన పిల్లెం జార్జిబాబు(51) కృష్ణలంక ఏరియాలోని కళానగర్ కె-బిల్డింగ్ సమీపంలో ప్రశాంతి క్లినిక్ నడుపుతుండగా ది.30.09.2017వ తేది ఉదయం 10 గంటలకు క్లినిక్‌కు వెళ్ళి, ఏ.సి ఆన్ చేయగా రూమ్ చల్లపడటం లేదని చెప్పి బయటకు వెళ్ళి చూడగా ఓల్టాస్ కంపెనీ ఏ.సి మిషన్‌ను పై నిందితుడు దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ వై.అర్జున రావు గారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ ఎస్.ఐ శ్రీ కె.శ్రీనివాసరావు గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడు అయిన విజయవాడ, యనమలకుదురుకు చెందిన అబ్దుల్ హబీబ్(20), ఈ రోజు అనగా ది.05.07.2018న 2వ అడిషినల్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మేజిస్ట్రేట్ శ్రీమతి జి.రాజేశ్వరీ గారు మూడు నెలలు జైలు శిక్ష మరియు రూ.100/- జరిమాన విధించడం జరిగింది.

---xx---